అసువులు బలిగొన్న :

# ★ డాక్టర్ జీ

జి. గోపాలరావు

రాత్రిపది–దట్టమైన అమావాస్యచీకటి. ప్రకృతి అంధకారబంధురంలో మునిగిపోయింది

శేషయ్య—భార్య కూతురుతో, దూరానవున్న పొలంలో పనిముగించుకోని అప్పుడే వచ్చారు ఇంటికి. ఇక వంటచేసుకోని తినాలి ఆ కష్ట జీవులు... వంట త్వరితంగా చేసుకునేందుకు తలా ఒక పని చేస్తున్నారు....కూతురు నీళ్ళుతెచ్చేందుకు బావికి వెళ్ళింది. ఆ బావికి ఒక వైపు వరంతా పూర్తిగా పగిలిపోయివుంది. పనిహడావిడిలో ఆ విషయం మరచిందా పల్లెపడుచు, ఆ చీకటిలో అదేవైపుకి పోయి చేద దానిలో వేసింది....చేద కంటె ముందుగా ఆమె నూతిలోకి పోయింది... మాటుమణగివున్న వూరంతా మరుక్షణంలోనె గగ్గోలుపుట్టింది. అందరూకలసి ఆమెనుతీసి బయటవేశారు, తాము చేయదగ్గ మోటు ప్రథమ చికిత్సలంతా చేశారు..... .కాని స్పృహ రాలేదు. 'ప్రక్కవూరికి డాక్టర్‌వద్దకు పరుగెత్తండి'—అని అందరూ అరచారు. శేషయ్య బరువు హృదయాన్ని ఈడ్చుకుంటూ. చీకటిని చీల్చుకుంటూ డాక్టరుఇల్లు చేరుకున్నాడు....డాక్టర్ ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది కిటికీ చువ్వలలో నుంచి సన్ననివెలుగు కాన్పిస్తూవుంది....హృదయం కొట్టుకునే వేగం, ఆతృత అతని మనస్సును స్థిమితం లేకుండా చేస్తున్నాయి... డాకర్‌ను లేవగొట్టటమా,.. లేదా.. .వేళగాని వేళ లేపితే భగ్గున మండిపడుతాడేమో....అలా అని వూరుకుంటె నా ముద్దుల కూతురు నాకు దక్కదు—ధైర్యం చేశాడు........సార్....సార్....సార్....'-పిలిచాడు మెల్లిగా నిశ్శబ్దం.

'డాక్టర్....డాక్టర్....డాక్టర్‌గారూ'— కాస్త బిగ్గరగా పిలిచాడు

.... .... .... ....

కిటికిదగ్గరకు పోయి. తల వుంచి గట్టిగా అరకొచ్చాడు—'ఎవడ్రా నీవు వేళాపాళ లేకుండా చెవుగోసిన మేకలా అరుస్తున్నావ్. ఉదయం నుంచి సాయంకాలంవరకు మీ జీవాలకు చచ్చి వస్తే. ఇప్పుడు నీవు దాపురించావు....ఛీ....ఛీ-' అని విసుక్కున్నాడు డాక్టర్.

'క్షమించాలండి.... అపాయంజరిగింది. ....నా కూతురు బావిలోపడి చచ్చిపోయేస్థితిలోవుంది.... దయవుంచి మీరు త్వరగా రావాలి' అని శేషయ్య దీనంగా వేడుకున్నాడు.

'అబ్బబ్బ, ఈ వేళటప్పుడు బావేమిటి పడట మేమిటోయ్....ఇంతా ఎందుకుపడ్డది బావిలో....' అంటూ కుర్చీలో కూలబడ్డాడు నిద్రమాంద్యంతో.

'కాలుజారి పడిపోయిందండి........త్వరగా రావాలి మీరు'—అన్నాడు శేషయ్య అలమటించే హృదయంతో.

'అయితే ఇప్పుడెలాగుంది....'

'కొన వూపిరితోవుంది బాబూ....మీరు త్వరితంగా రాకుంటే నా బిడ్డ నాకు దక్కదుబాబూ....'

'ఏమోయ్ దక్కకుంటె........ఆడపిల్లలకు పెండ్లి చేయలేక తండ్రులంతా బాధపడుతుంటె.... నీకాకష్టం తొలగిపోతుంటె చింతిస్తావెందుకు'—

ఆ మాటలతో శేషయ్య ప్రతిరక్త బిందువు ఉద్రేకపూరితమైంది. ముఖం చెడాయిస్తామనుకున్నాడు....కాని కోప్పడితే పని జరగదు....

'ఐదురూపాయల ఫీజివ్వాలి....బండి తీసుకరా'—అంటూ డాక్టర్ లోపలికెళ్ళాడు,

★

'సార్....సార్....బండి తీసుకొచ్చాను. త్వరితంగా రాండి'—అని పిలిచాడు శేషయ్య- డాక్టర్ ఇంటిలోనుంచి బైటపడే మార్గం కనుపించలేదు. మరల నిద్రపట్టినట్టున్నాడు. శేషయ్యకు హృదయం స్థిమితంగా లేదు. ఆత్రుతతో మరల గట్టిగా పిలిచాడు. 'ఏది ఫీజు ఇలాఇవ్వు'—అంటూ కళ్ళు నులుముకుంటూ వరండాలోకి వచ్చాడు

'లేదండి.... ఇంటికి పోయినతర్వాత ఇస్తాను ....తప్పను'—అని శేషయ్య దీనాతిదీనంగా వేడుకున్నాడు. కాని డాక్టర్ ఒప్పుకోలేదు. తన ఐదురూపాయలు చేతిలో పడితేగాని బైట కాలు పెట్టనన్నాడు. శేషయ్యకు ఏమిచేసేందుకు పాలు పోలేదు....తన వ్రేలి వుంగరం తీసి—'ఇది గోండి దీనిని వుంచుకోండి అంత నమ్మకం లేకుంటే'—అని దానిని తీసిచ్చాడు.

'ఏది బండి' — బండిదగ్గరకొచ్చి చూచాడు. 'ఏయ్ ఈ ఎద్దుబండిలో లుక్కు....లుకూ-మంటూ ఎంతకాలం ప్రయాణం. అసలు దీనిలో ప్రయాణంచేస్తే మనిషి బ్రతుకుతాడా....గుఱ్ఱపు బండి పట్టుకరా.

శేషయ్య తంటాలుపడి గుఱ్ఱపుబండి తీసు కొచ్చాడు. డాక్టర్ దానిలో ఎక్కాడు. బండి పోతూవుంది. శేషయ్య దాని వెనకాల కుక్క లాగు పరుగెత్తుతున్నాడు. ఇంతలో ఒక మనిషి సైకిల్‌మీద వచ్చి— 'డాక్టర్‌జి....డాక్టర్‌జి.... రెడ్డిగారి భార్యకు తేలుకుట్టింది. ప్రమాదంగా వుంది. వెంటనే మిమ్ము పిలుచుకోని రమ్మన్నారు' —అని చెప్పాడు.

'అలాగా....గాడీవాలా! బండి రెడ్డిగారింటికి పోనీ....ఏయ్ నీవిక్కడనేవుండు మరలవస్తాను.' —అని శేషయ్యకుచెప్పి వెళ్లిపోయాడు. శేషయ్య గుండె నీరైపోయింది. అలాగే రోడ్డుపై కూలాడు నిరుత్సాహంతో........

'ఇంకెందుకు డాక్టర్'—అనే విషవాక్కులు శేషయ్య చెవుల్లో పడ్డాయి. తల గిర్రుమంది. స్పృహతప్పి పడిపోయాడు. శేషయ్యకొరకు వచ్చిన వూరివారంతా జరిగిన సంగతి తెలుసు కున్నార్—'ఆబ్బే. మనబోటి బీదలకు ఈ రాజ్యం లో స్థలంలేదు.. ఇదంతా ధనికులకే....కాకుంటే ఆ రెడ్డి ఒక్క పిలుపుతో, సగందూరం వచ్చిన డాక్టర్ అతని ఇంటికి వెళ్ళినాడే. శేషయ్య కూతు రును చేతులారా బలిగొన్నాడే. ఇటువంటి డాక్టర్లు వుండేమి లేకేమి... ' అని అందఱూ విలపించారు.


గ్రైప్ సిరప్



గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు, కడుపు లోను బాధలేని, హాయి అయిన విరేచన కారి. పిల్లల ఆరోగ్యాన్ని గురించి కాస్త అనుమానం తగిలితే, ఒక మోతాదు గ్రైప్ సిరప్ యివ్వండి.

బి. టి. యల్. ప్రాడక్టు

సెల్లింగ్ ఏజెంట్లు:

బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్

పోస్టు బాక్సు నెం. 66, మద్రాసు.

ఏడ్చు వారిని నవ్వించుము

తయారుచేయువారు:

ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లెబొరేటరీ లిమిటెడ్.

మల్లేశ్వరం, బెంగుళూరు.